RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా అర్బ్ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి144 పేజీలు 04ఆదివారం09నవంబర్2025

## 4 గంటల్లో లక్ష కోట్లు పెట్టుబడులు

మన సాక్షి గొంతుక డెస్క్ తాజాగా ఒక్క శుక్రవారం రోజే.. కేవలం 4 గంటల్లోనే భారీసంఖ్యలో సంస్థలు, పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం.. పెట్టుబడులు పెట్టేందుకు అంగీక రించడం.. తద్వారా ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం కావడం.. వెంట వెంటనే జరిగిపోయాయి. దీంతో సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు.



## విడదల రజిని వార్నింగ్

తప్పుడు కేసులు పెట్టిన వాళ్లను వదిలిపెట్టను



మన సాక్షి గొంతుక డెస్క్ తనపై, తన కుటుంబంపై, అనుచరులపై తప్పుడు కేసులు పెట్టిన వాళ్లను వదిలిపెట్టను అంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజిని వార్నింగ్ ఇచ్చారు.


# 48 గంటలలో నేను వస్తున్న....





మన సాక్షి గొంతుక డెస్క్ భక్తులు నిత్యం అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. అడ్డంగా ఉన్నాయనే నెపంతో ఇష్టమొచ్చినట్లు కూల్చివేస్తారా? భక్తుల మనోభావాలు పట్టవా? పోనీ అదే రోడ్డుకు అడ్డంగా మసీదులు కూడా ఉన్నాయి కదా? మరి వాటినెందుకు కూల్చివేయలేదు? హిందువులంటే అంత చులకనా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరిఖని యంత్రాంగానికి 48 గంటల సమయమిస్తున్నానన్నారు. కూల్చివేసిన దారి మైసమ్మ ఆలయాలన్నింటినీ ఆలోపు పునర్నిర్మించాలన్నారు. లేకపోతే దారికి అడ్డంగా ఉన్న మసీదులన్నింటినీ కూల్చివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాను గోదావరిఖనికి వచ్చి, దగ్గరుండి మసీదులన్నింటినీ కూల్చివేయిస్తానని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.


## కట్టా సర్కార్ ను కోరుకోవద్దు



మన సాక్షి గొంతుక డెస్క్ మహాఘట్‌బంధన్ కూటమి అధికారంలోకి వస్తే తలపై 'కట్టా (దేశంలో తయారు చేసిన తుపాకీ) పెట్టి పాలిస్తుందని, ఆ కారణంగానే జనం భయపడి వాళ్లకు ఓటు వేయడం లేదని ప్రధానమంత్రి మోడీ చెప్పారు. కట్టా (తుపాకులు), కుశాసన్ (దుష్పరిపాలన), క్రూర్త (క్రూరత్వం), అవినీతి ప్రభుత్వాన్ని బీహార్ కోరుకోవడం లేదని చెప్పారు.

## డిజిటల్ గోల్డ్‌లో పెట్టుబడులు పెట్టొద్దు

మన సాక్షి గొంతుక డెస్క్ రంగంలోకి దిగిన మార్కెట్ నియంత్రణ మండలి సెబీ.. డిజిటల్ గోల్డ్ లేదా ఈ-గోల్డ్‌లో పెట్టుబడులు పెట్టేవారిని తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. డిజిటల్ లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో లభించే గోల్డ్ ఉత్పత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వీటి పెట్టుబడులకు దూరంగా ఉండాలని మదుపరులకు సూచించింది. దీనివల్ల ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందటూ ఒక హెచ్చరికను జారీ చేసింది. సదరు ప్లాట్‌ఫాం తిరిగి డబ్బు చెల్లించలేకపోవడం, నిర్వహణ పరమైన ఇబ్బందులకు ఆస్కారం ఉంటుందని హెచ్చరించింది.





## మాట తప్పడం రేవంత్ రెడ్డి నైజం

మన సాక్షి గొంతుక డెస్క్ మందిని తొక్కడం.. మాట తప్పడం రేవంత్ రెడ్డి నైజం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.వికృత చేష్టలు, విచిత్ర విన్యాసాలు తప్ప ప్రజలకు పనికొచ్చే ఒక్క పని చేయడు ఈ ముఖ్యమంత్రి అని విమర్శించారు.



## కెసిఆర్, రేవంత్ రెడ్డి బ్యాడ్ బ్రదర్స్

మన సాక్షి గొంతుక డెస్క్ మాజీ సీఎం కేసీఆర్‌లే. సీఎం రేవంత్‌రెడ్డి, బ్యాడ్ బ్రదర్స్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ఇద్దరూ తెలంగాణ పాలిట శాపంగా మారారని, వీరికి మూడో బ్యాడ్ బ్రదర్‌గా అసదుద్దీన్ ఒవైసీ తోడయ్యారని ఆరోపించారు. కేటీఆర్, కిషన్‌రెడ్డి బ్యాడ్ బ్రదర్స్ అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కేసీఆర్, అసదుద్దీన్, సోనియా కుటుంబమే తెలంగాణ పాలిట బ్యాడ్ బ్రదర్స్ అని అన్నారు.

## వీధి రౌడీ భాషను మార్చుకోవాలి

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సీఎం రేవంత్ తీరుపై విమర్శలు గుప్పించారు. ఆయన సీఎం హోదాలో ఉన్నానన్న విషయం మరిచి, వీధిరౌడీలామాట్లాడుతున్నారన్నారు."కాలేజ్ యాజమాన్యాల తాట, తోలు తీస్తారా? తెలంగాణ విద్యార్థుల కోసం నిలబడిన వాళ్లపైన మీ వీరంగమా? మాట తప్పింది మీరు. అందుకే వాళ్లు కాలేజ్ లు బంద్ చేశారు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇచ్చి.. కాలేజ్ యాజమాన్యాలను బెదిరిస్తారా? తెలంగాణ విద్యార్థుల కోసం నిలబడిన.. కాలేజ్ యాజమాన్యాల తరపున మేము పోరాడుతాం. సీఎం వీధి రౌడీ భాషను మార్చుకోవాలి" అని సూచించారు. "మేము ఇక్కడకు రాగానే కాలేజ్ పిల్లలు మన వద్దకు వచ్చారు. ఫీజు రీయింబర్స్ మెంట్ రాక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు.



# కార్మికులకు రూ.50 లక్షల ప్రమాద బీమా వర్తింప జేయండి



మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని.సింగరేణి ఒప్పంద కార్మికులకు రూ.50 లక్షల ప్రమాద బీమా వర్తింప జేయండిసింగరేణి ఉద్యోగుల సహజ మరణానికి కనీసం 20 లక్షల బీమా అమలు చేయండిఏడు ప్రధాన బ్యాంకులకు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ విజ్ఞప్తిసింగరేణిలో మొదలు పెట్టిన బీమా దేశానికి ఆదర్శంగా నిలిచిందని వెల్లడిసింగరేణి భవన్, నవంబరు 8, 2025రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణిలో ఉద్యోగులు, ఒప్పంద కార్మికుల కోసం ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సహకారంతో దేశంలోనేతొలిసారిగా ప్రారంభించిన ఉచిత ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సింగరేణి సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు ఈ పథకాన్ని తమ సంస్థల్లో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు.ఈ పథకాన్ని మొట్టమొదటగా సింగరేణిలో ప్రారంభించడంలో సహకారం అందించిన బ్యాంకుల యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సింగరేణి భవన్లో ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ఉచిత ప్రమాద బీమా పథకం ద్వారా సింగరేణి ఉద్యోగులకు గరిష్టంగా రూ.1.25 కోట్ల వరకు, పొరుగుసేవల సిబ్బందికి రూ.40 లక్షల వరకు బీమా అందించడం సంతోషకరం. ఇప్పటి వరకు వివిధ ప్రమాదాల్లో మరణించిన 34 మందికి దాదాపు రూ.30 కోట్ల బీమా సొమ్మును బ్యాంకుల ద్వారా అందించాం. ఇది వారి కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించింది" అని అన్నారు.అయితే ఒప్పంద కార్మికులకు కనీసం రూ.50 లక్షల ప్రమాద బీమా అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సింగరేణి ఉద్యోగులు ఒక వేళ సహజ మరణంతో చనిపోతే కనీసం 20 లక్షల టర్మ్ ఇన్సురెన్స్ ఇచ్చే విషయంలోనూ సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు.సింగరేణిలో అమలు చేస్తున్న ఈ బీమా పథకాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని, ఇప్పటికే కోలిండియాలోనూ అమలైందని గుర్తుచేశారు. సింగరేణి సంస్థ ఒక మంచి సంక్షేమ కార్యక్రమాన్ని అమలు జరపటంలో సహకారం అందిస్తున్న బ్యాంకర్లకు తన ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్ పవర్ ప్లాంట్లను, సోలార్ ప్లాంట్లను, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ తదితర ప్రాజెక్టులను చేపడుతున్న నేపథ్యంలో రుణ సదుపాయం కోరనున్నట్లు, దీనివల్ల ఇరు సంస్థలకు వాణిజ్యపరమైన లబ్ధి చేకూరుతున్నందున, ఉద్యోగుల కోసం అందించిన ప్రమాద బీమా సదుపాయాన్ని మరింత పెంచే ప్రతిపాదనలపై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. దీనిపై బ్యాంకర్లు సానుకూలంగా స్పందించారు. సింగరేణితో దీర్ఘకాల వాణిజ్య బంధాన్ని కొనసాగించేందుకు మెరుగైన ప్యాకేజీని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు, జీఎం(కో ఆర్డినేషన్) శ్రీ టి.శ్రీనివాస్, ఏజీఎం(ఫైనాన్స్) చక్రవర్తి, పీఎన్బీ, ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంక్, హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులు సురేశ్ కుమార్, సుమంత్ రెడ్డి, సుజీత్ ఝా, శ్రీమతి రేఖారావు, రమేశ్, విక్రమ్ సింగ్, రాజేశ్ సిన్హా, ఎడ్రిక్ అజయ్డిసౌజా, శంకర్ కుమార్, రాజీవ్ కుమార్, శ్రీమతి వాణి, శ్రీమతి మాధురి, సైదులు, మణికందన్, మల్లి కార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల ఉత్సవాలకు దరఖాస్తుల ఆహ్వానం



మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.ఉత్తమ బాల పురస్కారం-2025 ప్రధానోత్సవంప్రతిభ, కళ సాంస్కృతిక పోటీలకు కూడ దరఖాస్తుల ఆహ్వానంబాలల దినోత్సవన్ని పురస్కరించుకొని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల నవంబర్ 13,14 రెండు రోజులలో బాలోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్ ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలు విద్యార్థుల ప్రతిభ, కళ కు సంబందించిన జి. కె. వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం, కళ, సాంస్కృతిక పోటీలు ఉంటాయని ఆయన తెలిపారు. విద్యార్థులలోని ప్రతిభ, కళ, నైపుణ్యం వెలికి తీసి బయటి ప్రపంచానికి తెలియజేసే ముఖ్య ఉద్దేశ్యమే ఈ బాలోత్సవాలని ఆయన తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు విభాగలా వారిగా ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానోత్సవం జరుగునని, అలాగే విద్యార్థి దశ నుండే సేవ, సాహసం చేసిన విద్యార్థులకు ఉత్తమ బాల పురస్కారం-2025 ప్రధానోత్సవం ఉంటుందని నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్ రెండవ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల నవంబర్ -12 బుధవారం సాయంత్రం :7:00 గం వరకు వారి వారి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు ట్రస్ట్ చరవాణి నెంబర్ :9704652590 కి సంప్రదించగలరని దాసరి స్వప్న మహేష్ తెలిపారు.

# కార్మికుల పెండింగ్ సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్




మన సాక్షి గొంతుక గోదావరిఖని సింగరేణి లో కార్మికుల పెండింగ్ సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో జి.ఎం.కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ కు పది డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నా అనంతరం వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కమిటీల పేరు మీద కాలయాపన చేయవద్దని వారు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం కృషి చేస్తున్నప్పటికీ ని కొన్ని కార్మిక సంఘాలు గనులపై ఏఐటియుసి పై చేస్తున్న అసత్య ప్రచారాన్ని వారు తిప్పికొట్టారు. మార్చి నెలలో నిర్వహించిన స్ట్రక్చరల్ మీటింగ్ లో సంవత్సరంలో 150 మస్టర్లు తప్పనిసరి చేస్తూ నిబంధన తీసుకొస్తున్న క్రమంలో యాజమాన్యానికి ఏఐటియుసి యూనియన్ మద్దతుగా ఉండి కార్మికుల ను మోసం చేస్తున్నదని అసత్య ప్రచారం చేస్తున్న సంఘాలను కార్మికులు నమ్మవద్దని వారు పేర్కొన్నారు.గతంలో కార్మికులకు సొంత ఇంటి పథకంపై సిఐటియు చేసిన సంతకాల సేకరణ వారి అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి తప్ప దానివల్ల కార్మికులకు ఒరిగిందేమీ లేదని వారు పేర్కొన్నారు. ఈ సంఘం ప్రచార ఆర్భాటం ఎక్కువ, పోరాటం తక్కువ అని వారు ఎద్దేవా చేశారు. అదేవిధంగా ఐఎన్టీయుసి సర్కార్ సంఘం ప్రభుత్వం పై, యాజమాన్యం పై కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయరని, కేవలం ఏఐటియుసి ని విమర్శించడమే పని గా పెట్టుకుని కార్మికుల ను మోసం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. సింగరేణి కి రావలసిన కోట్లాది రూపాయల బకాయిలపై ఎందుకు ప్రభుత్వం పై ఒత్తిడి చేయడం లేదని వారు విమర్శించారు. అదేవిధంగా కొత్తగూడెం రీజియన్ పరిధిలోని వీకే కోల్ మైన్, జేకే ఓపెన్ కాస్ట్ ఎక్స్టెన్షన్ లను పర్మినెంట్ ఉద్యోగుల తోనే నడిపించాలని, ఓవర్ మెన్ ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న మైనింగ్ సర్దార్ల కు (డి.ఎం.హెచ్) ప్రమోషన్ కల్పించాలని వారు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు



# మున్సిపల్ సిబ్బందికి ఘనంగా సన్మానం...

### ఉత్తమ సేవలను గుర్తించి సన్మానించిన స్థానికులు...

మన సాక్షి గొంతుక / తొర్రూర్ నవంబర్ 8. తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు బీరప్ప నగర్ లో పనిచేసే కుంట కొమ్ము రాజశేఖర్ ను శనివారం బీరప్ప నగర్ కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వార్డులలో మురికి కాలువల నిర్వహణ రోడ్లపై ఉన్నటువంటి చెట్లను నరికి వేయడం కాలనీ పరిశుభ్రతపై నిరంతరం అంకిత భావంతో పనిచేశారని వారు తెలిపారు.కావున ఈ సందర్భంగా రాజశేఖర్ ను సన్మానించడం గర్వంగా ఉందని కాలనీవాసులు అన్నారు, ఈ కార్యక్రమంలో బీరప్ప నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# వాసవి మీడియా రత్న అవార్డ్ అందుకున్నమహంకాళివెంకటేశ్వర్లు.

మన సాక్షి గొంతుక /తొర్రూరు నవంబర్ 08.వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుళ్ళ రామకృష్ణ ఆధ్వర్యం లో శనివారం సికింద్రాబాద్ లోని వాసవి క్లబ్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ఆర్య వైశ్య కలం యోధులకు ఘన సన్మానం,ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో తొర్రూరు ప్రజాసాక్షి రిపోర్టర్ మహంకాళి వెంకటేశ్వర్లు కు వాసవి మీడియా రత్న అవార్డ్ తో పాటు సన్మాన పత్రం 1116 రూపాయల చెక్కు షీల్డ్ తో పాటు శాలువా తో సన్మానించిన వాసవి క్లబ్ బాధ్యులు రాష్ట్ర ఆర్ టి ఎ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి,ప్రోగ్రాం కన్వీనర్ దోసపాటి.వెంకటేశ్వర రావు, ఈ యొక్క కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, రిపోర్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో సంబరాలు



షాద్‌నగర్ / కేశంపేట, నవంబర్ 08 (మన సాక్షి గొంతుక) :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కేశంపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసి, అనంతరం కేశంపేట చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ తాండ విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ"ప్రజల కోసం పనిచేస్తూ, నిజమైన ప్రజాసేవకుడిగా సీఎం రేవంత్ రెడ్డి ఎదగడం రాష్ట్రానికి శుభపరిణామం. సంక్షేమ పథకాలతో పేదల అండగా నిలుస్తూ, విద్య, వైద్యం, యువత అభివృద్ధికి కీలకంగా పనిచేస్తున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో మరింత ముందుకు నడిపే శక్తి, దూరదృష్టి రేవంత్ రెడ్డికి ఉంది. భగవంతుడు ఆయన్ను ఆయురారోగ్యాలతో కాపాడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని అన్నారు.ఇతర నాయకులు మాట్లాడుతూ"ప్రజాస్వామ్యంలో ప్రజల మధ్య తిరిగే, వారి అండగా నిలిచే నాయకుడే నిజమైన ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి అలాంటి నాయకుడు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో సంక్షేమ పరిపాలన మరింత బలోపేతం అవుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోజెడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గిరి,డైరెక్టర్లు భాస్కర్ గౌడ్, కరుణాకర్, శ్రీకాంత్ రెడ్డి,వెంకటేష్, పర్వతాలు, రావుల పెంటయ్య, నర్సింలు,మనోహర్, రాములు, జంగయ్య, కృష్ణయ్య, అమీర్,రాఘవేందర్, నాగేష్, పాండు, భీమయ్య, ప్రకాష్,గోపాల్, శ్రీకాంత్, హరీష్, నరేందర్, రాజేష్, ముత్యాలు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాణి, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ పూసల కలకలం



**షాద్‌నగర్, నవంబర్ 8 (మన సాక్షి గొంతుక):**కేశంపేట మండలంలోని లింగంధన గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీ సమయంలో పెద్ద ఎత్తున అక్రమాలు, నిర్లక్ష్యం బట్టబయలైంది. ప్రజలకు ఇవ్వాల్సిన బియ్యంలో ప్లాస్టిక్ పూసలు, మెరుపు చెంకీలు, తలంబ్రాల పచ్చని బియ్యం కలిసివుండటంతో గ్రామంలో భారీ కలకలం రేగింది. శనివారం గ్రామంలో బియ్యం పంపిణీ జరుగుతుండగా, ఒకటి కాదు, నలుగు బస్తాల్లో ఇదే పరిస్థితి ఉండటం గ్రామస్తులను తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. "పేదల కడుపుకి వెళ్లే అన్నం కూడా ఇలా నాణ్యత లేకుండా ఇస్తారా..? ఇది పేదల్ని అవమానపరచడమే కాదా..?" అని ప్రజలు మండిపడ్డారు. 'నాణ్యతపై అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా తేలింది' ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ "రేషన్ బియ్యంలో ఇలాంటి వస్తువులు కలిసివస్తుండటం ప్రభుత్వం సరఫరా వ్యవస్థ పూర్తిగా పాడైందని స్పష్టం చేస్తోంది. ఇదే పరిస్థితి తొమ్మిదిరేకుల గ్రామంలో కూడా ఉన్నట్లు సమాచారం. పేదలకిచ్చే బియ్యం కూడా పాడు అయితే ప్రభుత్వం ఎందుకు?" అని ప్రశ్నించారు. గ్రామస్తులు వెంటనే తహసిల్దార్ రాజేందర్ రెడ్డికి సమాచారం అందించగా, ఆయన స్పందిస్తూ "ఈ బియ్యాన్ని వెంటనే వాపస్ పంపించి, మంచి నాణ్యమైన బియ్యం తెప్పిస్తాం. విషయం పై పరిశీలన చేస్తాం" అని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే గ్రామస్తులు స్పష్టంగా హెచ్చరిస్తూ "ఈ నిర్లక్ష్యానికి కారణమైన ఉన్నతాధికారులు, సరఫరా విభాగం సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.



# చట్టవిరుద్ధ పనులకు దూరంగా ఉండాలి

**మన సాక్షి గొంతుక న్యూస్ : బెల్లంపల్లి :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లకు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్ మాట్లాడుతూ, రౌడీ షీటర్లు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండి, సమాజంలో కలిసిపోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసుల సూచనలను అతిక్రమిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, భవిష్యత్తులో సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. రౌడీ షీటర్లపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుందని, సమాజం పట్ల గౌరవంతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, రౌడీ షీటర్లు పాల్గొన్నారు.

## తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన పెదపల్లి

# ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మన సాక్షి గొంతుక గోదావరిఖని** గోదావరిఖని పట్టణంలో భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా, సుమారు48 మైసమ్మ ఆలయాలను అధికారులు కూల్చివేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాను. ఇది భక్తుల విశ్వాసాన్ని అవమానపరచే చర్యగా మాత్రమే కాకుండా, స్థానిక ప్రజల సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను తాకే దురదృష్టకర సంఘటనగా పరిగణించాలి. ప్రజల భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోకుండా, సాంప్రదాయంగా పూజించబడుతున్న దేవాలయాలను ధ్వంసం చేయడం పూర్తిగా అన్యాయం. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు కోరుతున్నాను. భక్తుల మనోభావాలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత. ఈ ఘటన పట్ల నిర్లక్ష్యం చూపిస్తే, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ఉండవు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  దృష్టికి కూడా తీసుకెళ్తాను. గోదావరిఖని ప్రజలు చూపుతున్న ఆవేదనను అర్థం చేసుకుని, ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.



# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రాజేంద్రనగర్, నవంబర్ 8 (మన సాక్షి గొంతుక):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ నివాసంలో మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, నాయకుల సమక్షంలో కేక్ కటింగ్ చేయగా, ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని అభిలషించారు. కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు సీఎం ఫోటోకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ, టి. ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, పి. శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మసున వెంకటేష్, గట్టయ్య, బొల్లా వెంకటేష్, ఓం ప్రకాష్, కొండల్, కాశిగారి యాదగిరి, లక్ష్మారెడ్డి, సుధాకర్, అనిల్, కృష్ణ, సాయి రెడ్డి, పూల వెంకటేష్, ఉదయ్, ఎల్లప్ప, జగదీష్, స్వామి గౌడ్, బండారి యాదగిరి, నరసింహ యాదవ్, రవీందర్ ముదిరాజ్, రాజిరెడ్డి, శ్రీశైలం, మతిన్, శాకత్, హర్షద్, శరణమ్మ, వజ్రమ్మ, శాంత, మణెమ్మ, పుష్పమ్మ, సుగుణ, గంగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంకష్టహర చతుర్థి పూజలు





**షాద్‌నగర్, నవంబర్ 8 (మన సాక్షి గొంతుక:**కార్తీకమాసం సందర్భంగా వినాయక గంజ్ గణపతి దేవాలయంలో సంకష్టహర చతుర్థి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో గణపతి స్వామికి పూజ, అర్చన, అభిషేకాలు నిర్విహించగా, అనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దేవాలయాన్ని నింపేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ హాజరై దేవాలయ ఆలయ కార్యక్రమాలను ప్రశంసించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ పూజలను సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గజవాడ నరసింహులు, టిఆర్ఎస్ నాయకుడు నందకిషోర్, డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ కోఆప్షన్ మెంబర్ ఓగు కిషోర్, అమరలింగేశ్వర ప్రవీణ్, బిక్కు మల్ల శ్రీనివాస్ దంపతులు, చంద్రశేఖర్ రెడ్డి దంపతులు, సుదీప్ జాదవ్ దంపతులు, ఆగిర్ కృష్ణయ్య దంపతులు, పోకల శేఖర్ దంపతులు, వెంకట్ రెడ్డి (రెవెన్యూ ఇన్స్పెక్టర్), శ్రీధర్, భరత్, మహావీర్, మనోహర్, రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, వెంకటేష్ గుప్తా, తాడిశెట్టి ప్రకాష్, గోవింద్, మహావీర్, రాజేష్ మాలాని తదితరులు సేవలు అందించారు. పూజా కార్యక్రమాన్ని ఆలయ పూజారులు పండిట్ రాజన్ శాస్త్రి, విష్ణు శాస్త్రి శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తుల భక్తి, సేవా కార్యక్రమాలతో దేవాలయ పరిసరాలు పవిత్రంగా మారాయి.



# మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం

**షాద్‌నగర్, నవంబర్ 8 (మన సాక్షి గొంతుక):**కేశంపేట మండలం గండికోట గ్రామానికి చెందిన జంగమ్మ అనారోగ్యంతో బాధపడి శనివారం రాత్రి 7 గంటల సమయంలో కన్నుమూశారు. జంగమ్మ మరణ వార్త తెలిసిన వెంటనే షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆపద్బాంధవంగా రూ.5,000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గౌడ్ మాట్లాడుతూ "ప్రజలతోపాటు ఉండటం, కష్టసమయంలో ఆదుకోవడం మా నాయకత్వం, మా పార్టీ ధ్యేయం. కుటుంబం ధైర్యంగా ఉండాలి. ఎల్లప్పుడూ మీకు మేము తోడుగానే ఉంటాం" అని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్, కృష్ణయ్య, మంగలి భాస్కర్, మంగళ శీను, జంగయ్య, గొడుగు చిన్న రాములు, కోల గోపాల్, సప్పిడి గుమ్మడయ్య, గండికోట మహేష్, గండికోట రవి, గండికోట సైదులు, గండికోట సాయిబాబా, గండికోట శివ, రామకృష్ణ, గండికోట యాదయ్య తదితరులు

# నా భర్తను ఇంటికి రప్పించండి.




**జగిత్యాల జిల్లా నవంబర్ 09 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని బతకపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ ఉన్న ఊర్లో ఉపాధి కరువై పుట్ట కూటి కోసం ఉపాధి కోసం విదేశానికి వెళ్లి అక్కడ ఇరుక్కుపోయిన తన భర్త ఇంటికి రప్పించండి అని ఓ బాధిత మహిళ హైదరాబాదులోని ప్రవాసీ ప్రజావాణిలో ఎవరైనా కమిటీ చైర్మన్ మంద భీమ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పెగడపల్లి మండలంలోని బత్కేపల్లి గ్రామానికి చెందిన బెక్కం శ్రీనివాస్ ఉపాధి కోసం 2009 లేబర్ మీద సౌదీ అరేబియా దేశానికి వెళ్ళగా సదర్ కం కంపెనీ వారు సరిగ్గా జీతం ఇవ్వకపోవడంతో కంపెనీ నుండి బయటకు వచ్చి కూలి వెళ్లి ఆయన అక్కడ ఇరుక్కుపోయాడు అక్కడ ఉపాధి లేక చేతిలో డబ్బులు లేక నానా కష్టాలు పడుతున్నారని ఇంటి వద్ద నుండి డబ్బులు పంపిస్తామని కూలీ చేసుకుంటేనే బతుకు సాగే తమకు నెలనెలా డబ్బులు పంపించే ఆర్థిక స్తోమత లేదని సౌదీ అరేబియాలో ఎక్కువ పోయిన తన భర్త ఇండియాకు రప్పించాలని తన ఇద్దరు కూతుళ్లు ఒక బాబుతో కలిసి గ్రామానికి చెందిన చింతకింది రఘు అనే యువకుడు సహాయంతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ చోరువాతో ప్రవాసీ ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఇట్టి సమస్యను ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ చిన్నారెడ్డి దృష్టికి తీసుకపోయి వీలైనంత తొందరలో శ్రీనివాసు ను స్వదేశానికి రప్పించేందుకు కృషి చేస్తానని మంద భీమరెడ్డి తెలిపారని బాధ్యత మహిళ బెక్కం  అనిత అని తెలిపారు



# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినవేడుక.

**జగిత్యాల జిల్లా నవంబర్ 09 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి  ఆరోగ్యంగా,ఆనందంగా ఉండి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని కోరుతూ వారి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించే శక్తిని ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి  మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ ,వైస్ చైర్మన్ పురాపుటి రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురాంశెట్టి గౌతమ్,ఎం పి టీ సి దాసరి తిరుపతి గౌడ్,మాజీ సర్పంచ్లు,కందుకూరి శ్రీనివాస్,పురాంశెట్టి వెంకటేష్,రెవెళ్ల సత్య నారాయణ,మాజీ ఉప సర్పంచ్,కొండ వెంకటేష్ గౌడ్,అవునూరి శ్రీధర్,కస్తూరి హరికిరణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కట్ట లక్ష్మణ్రావు, కొప్పుల జలంధర్ మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నేరెళ్ల మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపెల్లి గంగన్న, గుజిగేలా బుచ్చిరెడ్డి, తదకొండ విజయ్,ఓర్పు విజయ్, ఆధ్వకెట్ దిలీప్,ప్రవీణ్, దేవరకొండ శ్యామ్,క్యాస గంగాధర్,ఎల్లారపు లింగారెడ్డి, కార్యకర్తలు తదూరి సత్య నారాయణ,నల్ల రాంరెడ్డి, కట్కూరి రాములు,గడప రవి ఆకుల సుమన్ గౌడు, తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
ఆదివారం09నవంబర్2025

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో చోటుచేసుకుంది. యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా, మర్రిగూడ మండలం, అజలాపురం గ్రామానికి చెందిన మాధగోని వెంకటేష్ గౌడ్ 40 సంవత్సరాలు. భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు, మాల్ గ్రామంలో ఇంటి నిర్మాణ పనులలో భాగంగా ఇంటి మీదకు ఎక్కి వాటర్ క్యూరింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న 11 కెవి విద్యుత్ తీగలు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మాల్ బకాసుర హెూటల్ ముందు విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం విడాలని ధర్నా చేపట్టారు. విద్యుత్ అధికారులు వచ్చేవరకు ఆందోళన చేశారు. యాచారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధిత, మృతిచెందిన కుటుంబానికి న్యాయం చేస్తామని చెప్పారు. ఇబ్రహీంపట్నం పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు.

# "స్థానిక సమస్యలపై విఫలమైన కార్పొరేటర్




రాజేంద్రనగర్. మన సాక్షిగొంతుకమైలార్దేవ్‌పల్లి : స్థానిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కార్పొరేటర్ బిఆర్ఎస్ పార్టీ మైలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఘాటు విమర్శలు చేశారు. ప్రజలకు మాటలు ఇచ్చి, వాటిని అమలు చేయకపోవడంతో పాటు, గతంలో మీ రాజకీయ ఎదుగుదలకు తోడ్పడిన పట్లోళ్ల కుటుంబం పై చిల్లర ఆరోపణలు చేయడం తగదని అన్నారు."మీరు ఉన్న స్థానం, మీ కుటుంబం గుర్తింపు అన్నీ పట్లోళ్ల కుటుంబం వల్లే వచ్చాయి. వారి మీద అపనిందలు మోపితే, వాటిని మేము ఎలా సహిస్తాం?" అని వెంకటేష్ స్పష్టం చేశారు. ఇలా వ్యవహరిస్తూ ఉంటే, మీ భవిష్యత్తు రాజకీయాలు ప్రశ్నార్థకమవుతాయని కూడా హెచ్చరించారు.స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలు, డ్రేనేజ్ ఇబ్బందులు, రోడ్లు, వీధి దీపాలు వంటి అంశాల్లో కార్పొరేటర్ వైఫల్యం వల్లే ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని వెంకటేష్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ





చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 8 మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేగుంట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి 1969 నవంబర్ 8న తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో జన్మించారు. 7 డిసెంబర్ 2023 నుండి తెలంగాణకు రెండవ ప్రస్తుత ముఖ్యమంత్రిగా పనిచే స్తున్నారు. మన రాష్ట్రానికి ఇంకా ఎన్నో సేవలు చేయాలి మళ్లీ వచ్చే ఐదు సంవత్సరాలు తనే సీఎంగా ఉండాలి అన్నారు.

ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్రాన్ని ఇంకా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని వారు అన్నారు , ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,అయిత పరంజ్యోతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు , యూత్ అధ్యక్షుడు మోహన్ నాయక్, హౌస్ ల కృష్ణ, అనంతరం కొండాపూర్ గ్రామానికి చెందిన గంగయ్య కు 46వేల సీఎం రిఫండ్ చెక్కును అందజేశారు కార్యకర్తలు పాల్గొన్నారు



## మృతుడి కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేసిన వాకర్స్ అసోసియేషన్...

మన సాక్షి గొంతుక /తోరూర్ నవంబర్ 8.తొర్రూర్ యతి రాజారావు పార్క్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్ మిత్రుడు ఎనగందుల శ్రీనివాస్ వాళ్ల అన్నయ్య ఎనగందుల సోమనారాయణ అనారోగ్య కారణం చేత మృతి చెందగా వారి కుటుంబాన్ని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి మృతుని కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని అందజేశారు, ఈ యొక్క పరామర్శించడానికి వెళ్లిన వాకర్స్ మిత్రులు కత్తి రవీందర్, ఎక్క టి నాగిరెడ్డి, చీకటి వెంకన్న, మాదాసు రాములు, పెరుమాండ్ల రవి గౌడ్, రాయిశెట్టి వెంకన్న, బోడ బాలాజీ, సోమ రాములు, ఎండి యాకూబలి, రాయిశెట్టి ఉపేందర్, మోడం సోమ నరసయ్య, మిట్ట కోలా లక్ష్మణ్, బొలగాని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సిఐటియు కన్వీనర్ కమిటీ ఎన్నిక

### -కన్వీనర్ గా రెండోసారి చందు నాయక్







మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: యాచారం జనరల్ బాడీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు యాచారం మండల కన్వీనర్ గా రెండోసారి సభావట్ చందు నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. 17 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య మాట్లాడుతూ ఈనెల 10, 11 లో కాటేదాన్ ప్రాంతంలో జరిగే సిఐటియు రంగారెడ్డి జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేయాలని,ఉద్యోగ భద్రత లేదు. ఉద్యోగ భద్రత ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని, అనేక సమస్యల పైన ఈ మహాసభ ఉంటుందని అందరూ మహాసభకు హాజరై విజయవంతం చేయాలని కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో జంగయ్య, బాలరాజ్, నోముల యాదగిరి, బుగ్గ రాములు ,రవి ,రమేష్, బాలకృష్ణ, సత్తయ్య ,పద్మ, యాదమ్మ, బోడ కృష్ణ ,కవిత, విజయ, బాలమణి అలవేలు సుశీల తదితరులు పాల్గొన్నారు.



# సీతారాముల గుడికి మంచి రెడ్డి రామ్ చందర్ రెడ్డి 5 లక్షల విరాళం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఉప్పరి గూడ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న శ్రీ సీతారాముల గుడి నిర్మాణానికి ఎలిమి నేడు గ్రామానికి చెందిన మంచి రెడ్డి నరసింహారెడ్డి తండ్రి రామచందర్ రెడ్డి 5 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చి గుడి నిర్మాణానికి సహకరించారు. వారికి ఆ సీతారాముల ఆశీర్వాదం వారి కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ కమిటీ సభ్యులు గ్రామస్తుల తరపున నుండి కోరారు. శ్రీ సీతారామ దేవాలయానికి నరసింహారెడ్డి విరాళంగా 5 లక్షల రూపాయలు ఇచ్చినందుకు కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. దేవాలయం కమిటీ సభ్యుడైన నరాల వెంకటేష్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మాణమైతున్నటువంటి దేవాలయానికి గ్రామ పెద్దలు, గ్రామస్తులతో పాటు చుట్టు ముట్టు ఉన్నటువంటి గ్రామాల్లోని కొంతమంది ముఖ్యులు కూడా దేవాలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చి సహకరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం దేవాలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు పెద్దలు, ముఖ్యులు ముందుకు రావడానికి కారణం అన్ని వర్గాల నుండి ఏర్పడిన గుడి నిర్మాణ కమిటీ సభ్యులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గుడికి సంబంధించిన విషయాలు గ్రామస్తులందరికీ తెలియజేస్తూ, ఎప్పటికప్పుడు గుడి గురించి చేసే ప్రతి పనిలోనూ గ్రామస్తులను కలుపుకొని ముందుకెళ్తున్నామని గ్రామంలోని పెద్దలు, యువకులు మాకు సహకరిస్తున్నారని తెలియజేశారు. గుడి పనులు జరుగుతున్నాయి, ప్రతి ఒక్కరూ నిర్మాణానికి సహకరించాలని ఆ సీతారాముల ఆశీర్వాదం పొందాలని కోరారు. కమిటీ సభ్యులు బూడిద భీమార్జున్ రెడ్డి, బోస్ పల్లి చంద్రశేఖర్, నరాల వెంకటేష్ ఎలుగపల్లీ శ్రీరామ్ యాదవ్, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మడుపు శ్రీశైలం, బుట్టి మహేందర్, కొంగరి జంగయ్య, పోరెడ్డి వెంకటరెడ్డి, ఎం పాల ఎల్లారెడ్డి, మంత్రి రమేష్, నల్లోల వినయ్, ఓరుగంటి నరసింహ, బత్తుల వెంకటేష్, మడుపు మునీందర్, నరుకుడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ధోబ్బల వేణు



జగిత్యాల జిల్లా నవంబర్ 08మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మకిలి ఇజ్రాయిల్ అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఆ సమయంలో డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త బంగారు దీపక్ ని సంప్రదించగా,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల వేణు కు సమాచారం అందించారు. వెంటనే వేణు స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇచ్చారు. వేణు మాట్లాడుతూ ప్రతి 4- 5 నెలలకి ఒకసారి రక్తదానం చేస్తూ ఏ సమయంలో అయిన ఎక్కడ అయిన ఫోన్ చేసిన వెంటనే రక్తం, ప్లేట్లెట్స్ దానం చేస్తూ ఉంటాను. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన వ్యక్తి డి.వేణు ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ యువజన సంఘాల సభ్యులు, బంధువులు పాలేపు రమేష్. ఆనందం స్నేహితులు అభినందించారు

# కామ్రేడ్ సామినేని రామారావుకు విప్లవ జోహార్లు





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సీనియర్ నాయకులు సామినేని రామారావు సంస్మరణ సభ ను పార్టీ తరపున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సభలో పాల్గొన్న వ్యక్తులు మాట్లాడుతూ...సిపిఎం పోలేట్ బ్యూరో సభ్యుడు బి. వి రాఘవలు మాట్లాడుతూలిరాజకీయ దురుద్దేశ్యంతో కామ్రేడ్ రామారావు ను హతమార్చారు అని అన్నారు.ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కడమే ఈ హత్య ఉద్దేశ్యం అని ఈ సందర్భంగా తెలియజేశారు.సామినేని రామారావు త్యాగం కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయం అని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.భారత కమ్యూనిస్ట్ పార్టీ తరపున సంతాప తెలియజేస్తున్నాం అని అన్నారు అలాగేజిల్లాలో ముఖ్యమైన మంత్రులే రాష్ట్రాన్ని పాలిస్తున్న కేసులో పురోగతి లేదు దీనికి కారణం ఎవరని ఈ సందర్భంగా నిలదీశారు.అలాంటి దద్దమ్మలు పాలిస్తున్నారు అని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులే హత్య చేశారు.కాదని వారు నిరూపించు కోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ప్రకటనలతో సంతృప్తి ఉండదు పనిచేసి చూపించాలని ఈ సందర్భంగా సూచించారు.దోషులను పట్టుకొని చట్టం ముందు ఉంచితే సంతృప్తి చెందుతాం అని తెలిపారు.ప్రాణం త్యాగం కమ్యూనిస్టు లకు కొత్త కాదు అని సందర్భంగా తెలియజేశారు.నిష్పాక్షికంగా విచారణ జరిపి నేరస్థులను వెంటనే పట్టుకోవాలని ఈ సందర్భంగా కోరారు.హత్య వెనుక కుట్రలను వెలికితీయాలని పార్టీ ఈ సందర్భంగా డిమాండ్ చేసింది.ఖమ్మం జిల్లాలో సిపిఎం ఉద్యమాన్ని దెబ్బతీయాలనే ప్రయత్నంలో భాగమే సామినేని రామారావు హత్య అని అన్నారు.కార్మిక%-%రైతు ఉద్యమం ఆగదు, రామారావు ఆశయాలు ముందుకు సాగుతాయి అని ఈ సందర్భంగా తెలియజేశారు.లికేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూలిరాజకీయకుట్రలో భాగమే రామారావు హత్య అని దీనిని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలి అని ఈ సందర్భంగా తెలియజేశారు.కమ్యూనిస్టుల బలం ఓట్లు, సీట్లలలో లేదు ప్రజా ఉద్యమం లో ఉంది అని సందర్భంగా తెలియజేశారు.రాష్ట్రంలో కీలక నాయకులు ఒకరిపై ఒకరు విమర్శించించుకుంటు కాలం గడుపుతున్నారు అని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఇలాంటి హత్యల కుట్రలను ఎన్నో తిప్పికోట్టాం అని ఈ సందర్భంగా తెలియజేశారు.బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుంది అని తెలియజేశారు.బీజేపీ మతాల మధ్య చిచ్చుపెడుతుంది అని అన్నారు.లిరాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ మాట్లాడుతూలిహంతకుల మీద ఎందుకు విచారణ జరగడం లేదు అని ప్రశ్నించారు.రాజకీయ హత్య అంటే అరెస్ట్ చేస్తామని పోలీస్ కమిషనర్ బెదిరిస్తున్నాడు ఇది తప్పు అని ఈ సందర్భంగా తెలియజేశారు.పోలీస్ కమిషనర్ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరాలి అని సూచించారు.అధికారం ఉందికదా అని హత్యలు చేస్తే కుదరదు అని అన్నారు.అధికారం లేకపోయినా పోరాడతాం అని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రజావ్యతిరేక విధానాలు జరిగితే ఉద్యమిస్తాం అని తెలియజేశారు.సిపిఎం బలంగా ఉన్న ఖమ్మం జిల్లాలో పార్టీ అణిచివేయాలని చూస్తే ఊరుకోము అని అన్నారు.లిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంత్ రావు మాట్లాడుతూలిపోలీస్ యంత్రాంగం వెంటనే దోషులను పట్టుకొని శిక్షించాలని సీపీఎం డిమాండ్ చేసింది.కామ్రేడ్ సామినేని రామారావుకు విప్లవ జోహార్లు.ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు కామ్రేడ్ రామారావు పేదల సమస్యల పరిష్కారానికి జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి రామారావు అని కొనియాడారు.



# సలాం జనగాం" పుస్తక ఆవిష్కరణ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:** జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లో "సలాం జనగాం" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పుస్తకాన్ని దీర్ఘకాల కృషితో రచించిన రచయిత సాంబరాజు యాదగిరి కాగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ జనగాం జిల్లా చైర్మన్ సేవెల్లి సంపత్, జేఏసీ ముఖ్య సలహాదారులు డాక్టర్ మాచర్ల బిక్షపతి, జిల్లా నాయకులు జాయ మల్లేష్, పండుగ హరీష్ ముదిరాజ్, పిట్టల కుమార్, సింగిరి ప్రశాంత్ యాదవ్, కొత్తపల్లి అవినాష్, కొలిపాక నరసింహులు తదితర బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు. పుస్తక ఆవిష్కరణ సందర్భంగా ప్రసంగించిన ప్రముఖులు, "సలాం జనగాం" పుస్తకం జనగాం చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, సామాజిక ఉద్యమాలపై వెలుగులు నింపిందని అభినందించారు. రచయిత సాంబరాజు యాదగిరి కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని సామాజిక చైతన్య పుస్తకాలు వెలువరించాలని కోరారు.



# జిల్లా అథ్లెటిక్స్‌లో మెరిసిన మాల్యాల జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థిని

**మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్** జగిత్యాల జిల్లా పాఠశాల ఆటల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం 14 సంవత్సరాల లోపు బాలురు, బాలికల విభాగానికి సంబంధించిన అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మాల్యాల మండలానికి చెందిన జెడ్‌పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల విద్యార్థిని కె. చంద్రకళ (8వ తరగతి) డిస్కస్ త్రో విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించి 12న జరగబోయే ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో అర్హత సాధించింది . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోధ్యాయురాలు పి. నీరజ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. విద్యార్థినీ భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.




# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మన సాక్షి గొంతుక న్యూస్// ప్రతినిధి మంద అశోక్** ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన వేగం పెరిగిందన్నారు. ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చే విధానంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు, ఖమ్మంతో పాటు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గానుగుపహాడ్ గ్రామానికి చెందిన బబ్బురు బాలయ్య కుమార్తె పెళ్లి బచ్చన్నపేటలోని ఓ వేడుకల మందిరంలో జరగగా సాయి చంద్ర ఫౌండేషన్ చైర్మన్ ఇరుగు సిద్దులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గానుగుపహాడ్ గ్రామంలోని ప్రతి ఒక్క ఆడ బిడ్డ పెళ్ళికి శ్రీ సాయి చంద్రఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఇరుగు సిద్దులు తెలిపారు.

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**



# తెలంగాణ సీమ సింహం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు



**శంషాబాద్. నవంబర్ 08(మన సాక్షి గొంతుక)** శంషాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు, సామాన్యుల మనసుల్లో వెలుగొందే ఎనుముల రేవంత్ రెడ్డి కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజయ్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ పథకాలను అమలుచేసే నేతగా రేవంత్ నిలుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన, ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలు పారదర్శకంగా కొనసాగుతుండటానికి కారణం ముఖ్యమంత్రి చూపుతున్న కర్తవ్యనిబద్ధత, ధైర్యస్వభావమని పేర్కొన్నారు. "మా ప్రియతమ నాయకుడు రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి. ప్రజా సంక్షేమం కొనసాగాలి. ప్రజలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలి" అని సంజయ్ యాదవ్ ఆకాంక్షించారు.




# సీఐటీయూ జిల్లా మహాసభలను జయ ప్రదం చేయండి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:** కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో సిఐటియు ఇబ్రహీంపట్నం మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10,11 తేదీలలో కాటేదాన్ లో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు విమర్శించారు, కార్మికులకు కనీసం వేతనం అమలు చేయకుండా శ్రమదోపిడి చేస్తున్నాయన్నారు. పని ప్రదేశాల్లో కార్మికులకు కనీస వసతులు కల్పించడం లేదు. ప్రభుత్వ ఆదినంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి, అంగన్వాడి, ఆశ వర్కర్లకు, మధ్యాహ్న భోజనం కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి. కానీ వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్మికులతో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కమిటీ 15 మందితో ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్ గా పోల్కంపల్లి గ్రామానికి చెందిన పి.జగన్ ను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా దేవదాస్, ఉస్మాన్, చంద్రకళ, మణెమ్మ, రాధ, సంతోష, గీత, అండాలు, నరసింహ, రఘు, రాములు, జంగయ్య, అశోక్, గణేష్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్.బుగ్గరాములు, సీహెచ్ ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# మల్యాల లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మల్యాల మండల కేంద్రంలో సోనియమ్మ గుడి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, వెల్మ లక్ష్మారెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మ్యక లక్ష్మణ్, తోట్ల చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్, వీరభతిని ప్రసాద్ తాళ్ల హరినాథ్, నులుగొండ సురేష్, అల్లూరి రాజిరెడ్డి, మంద తిరుపతి సుల్తాన్ సుదర్శన్, సల్మాన్, సంత ప్రకాష్ రెడ్డి, స్వామి రెడ్డి, ఎండి ఇమామ్, అంజిరెడ్డి, గడి అనిల్, నల్లపు మల్లేశం, మనోజ్ క్రాంతి, కోరే రెడ్డి ,జంగిలి హనుమంతు, మల్లయ్య, భోగరాజు, శంషుద్దీన్, మురళి, సాయి, రాజేశం, బాల హనుమాన్లు, వీరభద్ర పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# దేవసేన ఐఏఎస్ పై వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:** టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ దేవసేన ఐఏఎస్ పై ప్రైవేటుకళాశాలల యాజమాన్యాల సంఘాలు చేసిన అనుచితవ్యాఖ్యలను టీఎన్జీవో జనగామ జిల్లా అధ్యక్షుడు ఖాజా షరీఫ్ తీవ్రంగా ఖండించారు. అలాంటి పదాలనుసంబంధిత వ్యక్తులు తక్షణమే ఉపసంహరించుకోవాలనిఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు జనగామ జిల్లాటీఎన్జీవోస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలోసభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ కుమార్, రామ నర్సయ్య, ఉప్పలయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి నాగార్జున్, సాంస్కృతిక కార్యదర్శి విష్ణు, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# జవహర్ నవోదయ విద్యాలయం పి.టి.సి మెంబర్ గా కాయితి శంకర్

**జగిత్యాల జిల్లా నవంబర్ 08 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)** రాయికల్ పెట్టటానికి చెందిన కాయితి శంకర్ ను జవహర్ నవోదయ విద్యాలయం పి.టి.సి.మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కాయితి శంకర్ శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు శనివారం చొప్పదండి నవోదయ విద్యాలయం లో పేరెంట్స్ టీచర్స్ జనరల్ బాడి సమావేశం ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షన జరుగగా ఈ సమావేశంలో పేరెంట్స్ రాయికల్ పెట్టటానికి చెందిన కాయితి శంకర్ ను పిసిసి మెంబర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తనపై నమ్మకంతో విద్యాలయ పి.టి.సి మెంబర్ గా ఎన్నుకున్నందుకు పేరెంట్స్ కు ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు విద్యాలయం అభివృద్ధి కోసం కృషిచేస్తానని కాయితి శంకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన పేరెంట్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## జనగామలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టి,ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన లో అభివృద్ధి పథంలో సస్యశ్యామలం కావాలని,అది కూడా రేవంత్ రెడ్డి అధ్యక్షతన, మంత్రులు అందరూ కలిసి అభివృద్ధి పనులు చేయాలని రాష్ట్రం కోసం అందరం సంఘటితం కావాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,సేవాదళ్ రాష్ట్ర నాయకులు సుంకరి శ్రీనివాస్ రెడ్డి,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్,బోట్ల నర్సింగరావు,దిశ సభ్యులు బక్క శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు వంగల కళ్యాణి,గాదేపాక రాంచందర్,పిఏసీఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి,సీనియర్ నాయకులు అలేటి సిద్దిరాములు,తుపాకుల రాములు ,శ్రీధర్ రెడ్డి,అనిల్, సిద్దప్ప,మున్నీ బేగం,వివిధ గ్రామాల అధ్యక్షులు,వివిధ వార్డుల అధ్యక్షులు కృష్ణా రెడ్డి,రవి,యాదగిరి, రహీం,ప్రవీణ్,పర్వతాలు, శ్రీనివాస్,సిద్ధులు,మురళి, యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు,ప్రభాకర్,రాజు,రాజేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం ఏఎంసీ పాలకవర్గం తీర్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అధ్యక్షతన శనివారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జనగామ వ్యవసాయ మార్కెట్ ని ప్రజా ప్రభుత్వంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతామని తెలిపారు.ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ యార్డు లో నూతన 5000 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం,మార్కెట్ యార్డ్ నందు సోలార్ లైటింగ్,లింగాల ఘనపూర్ మరియు రఘునాథ్ పల్లి మండలాల్లో ఉన్న 5000 మెట్రిక్ టన్నుల నాబార్డ్ గోదాములకు రోడ్డులు నిర్మాణం చేపట్టడం,పెండింగ్ లో ఉన్న పలు పనుల గురించి తీర్మానం చేశారు.అనంతరం మార్కెట్ యార్డులో పని చేస్తున కార్మికుల కోసం సంఘం నాయకులు నూతన బిల్డింగ్ నిర్మాణం చేయాలని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్,జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు ( శివ),డైరెక్టర్లు బానోతు బన్సి నాయక్,నామాల శ్రీనివాస్,శీలం కొండల్ రెడ్డి,బోట్ల నర్సింగరావు,ఎండీ భాష్మియా,నీలం మోహన్, బండ కుమార్,తోటకూరి రమేష్ యాదవ్,పర్ష సిద్దేశ్, నామబండి రవీందర్,వనపర్తి శ్రీనివాస్,మార్కెట్ సూపర్వైజర్ బోట్ల శ్రీనివాస్,హమాలీ సంఘం నాయకులు రాజు,వీరస్వామి, ఆయిలయ్య, ఎల్లయ్య,మధు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 9 న సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమవార్షికోత్సవం




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 8 హైదరాబాద్ భారతదేశ ప్రజల పక్షాన నిలిచి సమాచార హక్కు చట్టం మీద ఎన్నో సేవలు అందిస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్న సమాచార చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ సంబరాలను దేశవ్యాప్తంగా నవంబర్ 9 న అంగరంగ వైభవంగా జరిపేందుకు సాధన కమిటీ ఏర్పాటులను ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజల కోసం తమ న్యాయమైన డిమాండ్లు కోసం తమ న్యాయమైన హక్కుల గురించి స్వేచ్ఛగా ప్రశ్నించడమే లక్ష్యంగా ఏర్పాటైన సమాచార హక్కు చట్టం అమలు చేయడం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కృషి ప్రశ్నించడమే లక్షం గా ముందుకు వెళ్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డా చంటి ముదిరాజ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మల్ల వెంకటేశంజాతీయ ఉపాధ్యక్షులు గోపీనాదన్ కట్టెకోల తదితరులు పాల్గొన్నారు.

### అనుమతి లేకుండా క్లినిక్ నడుపుతున్న ఆర్ఎంపి పై

## కేసు నమోదు చేసిన కొమురవెల్లి ఎస్ఐ రాజు

మన సాక్షి గొంతుక, కొమురవెల్లి(09 నవంబర్ 2025): తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ద్వార వచ్చిన దరఖాస్తు మేరకు తేదీ 03 నవంబర్ 2025 సోమవారం రోజు జనార్ధన్ వయస్సు 48 సంవత్సరాలు, కులం పద్మశాలి, వృత్తి ఆర్ఎంపి డాక్టర్, చేర్యాల మండలం నాగపురి గ్రామం, సిరిగారి జనార్ధన్ సరైన అనుమతి లేకుండా క్లినిక్ నడుపుతూ వైద్యం చేస్తున్నందుకు కొమురవెల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. కాగా, ఇట్టి విషయమై కొమురవెల్లి ఎస్ఐ సాక్షాధారాలను సేకరించిన తరువాత శనివారం రోజు అనగా తేదీ 08 నవంబర్ 2025 రోజు సిరిగారి జనార్ధన్ ను కోర్ట్ లో హాజరు పరచడం జరిగింది.



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను 23వ డివిజన్ గౌతమి నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం స్థానిక కాంగ్రెస్ నాయకులు బెంద్రం రాజిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు కలిసి సీఎం జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ి రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి చూపుతున్న నాయకత్వం, ధైర్యసాహసాలు ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన పాలనలో ప్రజల సంక్షేమం దిశగా అనేక సంస్కరణలు చోటుచేసుకున్నాయని, తెలంగాణకు కొత్త దిశను చూపిస్తున్నారని వారు అభిప్రాయపడ్డారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ నేతృత్వంలో రామగుండం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.గౌతమి నగర్ చౌరస్తా లో స్థానిక ప్రజలు కూడా పాల్గొని సీఎం పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ బెంద్రం సునీత రాజిరెడ్డి పివిఆర్ అధ్యక్షుడు ఎండి ఆసిఫ్ ఖాన్ రామకృష్ణారెడ్డి విజయ్ సంజీవ్ రామన్ బాబు గుంపుల బాలరాజు పెనుగొండ మల్లేష్ అశోక్ లింగయ్య నవ లత సారమ్మ సీతమ్మ ఆటో యూనియన్ సభ్యులు చిరు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నవశకం ఉద్దేశం

మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణంలో స్థానిక సితార ఫ్యామిలీ అండ్ రెస్టారెంట్ నందు నవశకం మధిర మండల నూతన అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు(గ్రామీణ వైద్యులు)మేకల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నవశకం అనేది ఒక స్వచ్ఛంద సంస్థగా పనిచేస్తుందని దీని ద్వారా ఆపదలో ఉన్న వారికి అనాథలకు చదువులో రాణిస్తూ ఆర్థికంగా వెనకబడిన వారికి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవశకం చింతకాని మండల అధ్యక్షులుగా అంబేద్కర్ నాగరాజు ని నియమించడం జరిగింది అదేవిధంగా బోనకల్ మండలం అధ్యక్షులుగా తోటపల్లి సురేష్ ను నియమించడం జరిగింది. అదేవిధంగా మధిర మండల నూతన అధ్యక్షుడిగా మధిర పట్టణానికి చెందిన మోదుగు కిరణ్ ను నియమించడం జరిగింది.త్వరలో ముదిగొండ మండల అధ్యక్షుడిని కూడా నియమిస్తామని నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ తెలియజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన మోదుగు కిరణ్ శాలువాతో సత్కరించారు.






## సిపి సజ్జనార్ ను కలసిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 8 హైదరాబాద్ బషీర్ బాగ్ లో తెలంగాణ రాష్ట్ర ఆర్ టి సీ మాజీ చైర్మన్,హైదరాబాద్ కమిషనర్ పోలీస్ సిపి వి సి సజ్జనార్ ని శనివారం రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసిన పూల బొకేతో ఘనంగా సన్మానించారు.అనంతరం కమిషనర్ సజ్జనార్ మాట్లాడుతూ..డాక్టర్ అశోక్ యాదవ్ కోవిడ్-19 కరోనా నేపథ్యంలో ప్రాణాలు కూడా లెక్క చేయకుండా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా రెక్క ఆడితే కాని డొక్కాడని నిరుపేదలకు దాదాపు 25 వేల మందికి పైగా నిత్యవసర సరుకులు ఉచిత హెూమియో మందులు బ్లాంకెట్స్ ఐక్యమ్స్ మెడికల్ క్యాంప్స్ లాంటివి జిల్లా జెసి పోలీస్ అధికారులు ఏసీపి సిఐ,ఎస్ఐ,తహసిల్దార్,ఎంపీడీవోలు, ప్రభుత్వ అధికారులతో కలిసి అనేక సేవలు చేసిన అందుకుగాను గౌరవ డాక్టర్ రేట్ ప్రధానం చేసిన సంస్థకు డాక్టర్ అశోక్ యాదవ్ కి అభినందనలు తెలుపుతూ డాక్టరేట్ అవార్డు సర్టిఫికెట్ ప్రధానం చేశానాని తెలిపారు.ఇంకా ముందు అనేక సామాజిక సేవలు చేయాలని సేవా చేసే ప్రతి ఒక్కరికి అధికారులు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంకే రాజేష్ సాయి కృష్ణ,బరక తీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ డీసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన టి.ఎస్.ఎస్.ఓ రాష్ట్ర అధ్యక్షుడు




రాజేంద్రనగర్, నవంబర్ 8 (మన సాక్షి గొంతుక):రాజేంద్రనగర్ డీసీపీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ని టి.ఎస్.ఎస్.ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీ నివాస్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపితో పలు పరిపాలనా, భద్రతా అంశాలపై సౌజన్యంగా చర్చ జరిపినట్టు సమాచారం.సమాజ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు విభాగం చేస్తున్న కృషిని ఆయన మెచ్చుకున్నారు. డీసీపీ గౌతమ్ తో భేటీసౌహార్ధపూర్వకంగా సాగింది.

## దారి మైసమ్మ గుడులను 23వ డివిజన్లో సుమారు నాలుగు గుళ్ళ తీసివేసిన మున్సిపల్ అధికారులు



మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని.ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేసినటువంటి ఈచర్యను ఖండిస్తూ ఎమ్మెల్యే ఆదేశాలతో ఈ యొక్క గుడులను తిరిగి పునర్ ప్రతిష్టించాలని ఉద్దేశంతో ఈరోజు స్థానిక గౌతమ్ నగర్ ఆటో స్టాండ్ వద్ద దారి మైసమ్మ గుడి వద్ద అయ్యగారును వేద మంత్రాల ద్వారా తిరిగి పునర్ ప్రతిష్టించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జ్ బింద్రం సునీత రాజిరెడ్డి గారు డివిజన్ అధ్యక్షులు ఆసిఫ్ శాంతినగర్ ఇన్చార్జి రామకృష్ణారెడ్డి విజయ్ మల్లన్న గౌతమి నగర్ అధ్యక్షులు గుంపుల బాలరాజు గారు మరియు విగ్నేశ్వర నగర్ అశోక్ కాజిపల్లి లింగయ్య మల్లేష్ సారమ్మ సీతమ్మ శాంతినగర్ వాసులు సంజీవ్ ఆటో యూనియన్ సంబంధించిన నాయకులు అందరు కూడా పాల్గొన్నారు

## జాతీయ రహదారుల మరమ్మతులు తక్షణమే చేపట్టాలి



తిరుమలయపాలెం 08 నవంబర్ /మన సాక్షి గొంతుక న్యూస్//సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ ఖమ్మం నుండి వరంగల్ వెళ్లే రహదారి మొత్తం గుంతల మయం అనేక ప్రాణాలు గాల్లో కలిసిన పట్టించుకోని ప్రభుత్వ అధికారులు మరియు రాష్ట్ర మంత్రులు ఖమ్మం నుండి వరంగల్ రహదారి మొత్తం గుంతల మయంగా మారింది సాయంత్రం సమయానికి ఎక్కడ ఏం జరుగుతుందో తెలియని భయాందోళనలో ప్రయాణికులు మోటార్ సైకిల్ వాహనాలు నడుపుతున్న వ్యక్తులు భయంతో వెళుతున్నటువంటి పరిస్థితి రోడ్డు మొత్తం గుంతలు గుంతలుగా కనపడుతుంది అనేక ప్రమాదాలు జరిగినప్పటికీ కూడా రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులు పట్టించుకోవడం లేదు తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్ చేస్తుంది



## సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

**రాష్ట్ర ప్రజలకు సేవలలో చిరస్మరణీయమైన అడుగులు వేయాలని ఆకాంక్ష మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి**

**మన సాక్షి గొంతుక.కేశంపేట :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మాజీ జెడ్పిటిసి కేశంపేట మండలం తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు."నల్లమల కొండల్లో ఉదయించిన సూర్యుడిలా తెలంగాణ అభివృద్ధికి వెలుగురాశిగా ఎదుగుతున్న రేవంత్ రెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం తెలంగాణ భవిష్యత్తును బలపరుస్తోంది. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుని, ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.




## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తాము

**మన సాక్షి గొంతుక/హైదరాబాద్/ బచ్చన్నపేట**పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలతో పాటు దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల ఆశీర్వాదాలతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ ధీమా వ్యక్తం చేశారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం ఎర్రగడ్డ ఏరియాలో 401- 407 బూత్ ఏరియాలలో జనగామ రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి తదితరులతో కలిసి మాగంటి సునీతాగోపీనాథ్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో మూడేళ్లలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని, నియోజకవర్గంలో దివంగత మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు గంధ మల్ల నరేందర్, భానుచందర్, సిద్ధారెడ్డి హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్, సీపీఐ నాయకులు యూసుఫ్ గూడ ఏరియాలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్,కాంగ్రెస్ నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్, ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నర్సింహా చారి, నెరేళ్ల రాజయ్య, నల్లగోని వేణు గౌడ్, ఆత్మకూరి హరిక్రిష్ణ, కళ్లెం శైలజ, గున్నాల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# దళారుల చేతుల్లో పత్తి రైతులు





**తిరుమలాయపాలెం నవంబర్ 08 //మన సాక్షి గొంతుక న్యూస్//**తిరుమలాయపాలెం మండలంలోని పత్తి రైతులు ఈ సీజన్లో తీవ్ర ఆందోళనలో ఉన్నారు ఆరు నెలల క్రితమే పంటలు వేసినప్పటికీ ఇప్పటికీ పంట నమోదు చేయకపోవడంతో రైతులు అధికారులు చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది. రైతులు పంట వేసి ఇంతకాలం అవుతుంది కానీ ఎవరు పత్రాలు సరిచూడటం లేదు నాలుగు సంవత్సరాల క్రితం వేసిన పంట వివరాలు నేటికీ రికార్డులో ఉన్నాయని నూతన పంటలు వివరాలు నమోదు చేయకపోవడం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా కొంతమంది వ్యాపారస్తులు దళారులు రైతులను నిరుపాయ పరిస్థితిని ఆసరుగా తీసుకొని తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ ధర కంటే క్వింటాలుకు 200 నుంచి 300 తక్కువగా ఇచ్చిన వేరే మార్గం లేక విక్రయిస్తున్నారు. కపాస్ కిసాన్ యాప్ తో రైతులు ఇబ్బందులు పడుతున్నారు సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాపాస్ కిసాన్ యాపు ఇప్పుడు రైతులకు తలనొప్పిగా మారింది యాప్ సంకేతిక లోపాలు సర్వ సమస్యలు ఆధార్ భూమి లింకు ఎర్రర్స్ వల్ల పంట నమోదు కష్టతరం అవుతుంది.రైతుల ఆవేదన.... మొబైల్ యాప్ తెలుసుకోవడం లేదు తెరిచిన ఓటిపి రావడం లేదు పంట నా బతుకు సగం దాకా వచ్చాక ఆగిపోతుంది ఎవరికి అర్థం కాకుండా వదిలేస్తున్నారని తిరుమలయపాలెం మండలానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలామంది రైతులు మొబైల్ యాప్ ను సరిగా వినియోగించుకోలేక మీ సేవ కేంద్రాలకు రైతు శాఖ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు కానీ అక్కడ కూడా సర్వర్ డౌన్ సమస్యతో పెద్ద క్యూలో నిలబడవలసి వస్తుందని రైతులు వాపోతున్నారు.

తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా కపాస్ కిసాన్ యాప్ ఇబ్బందులతో పంట నమోదు ఆలస్యం కావడంతో మార్కెట్ తీసుకెళ్లలేక ఇటు మిల్లుకు తీసుకెళ్లలేక గ్రామాలలో తిరిగి వ్యాపారం చేస్తున్న దళారులకు ప్రతి అమ్మవలసి వస్తుంది. పంట న మోతులా ఆర్షం కారణంగా కొనుగోలు కేంద్రాలు తెరుచుకునేసరికి రికార్డులు లేకపోవడం రైతులను ఇబ్బందుల్లోకి నడుస్తుంది ఈ పరిస్థితిని దళారులు వాడుకుంటూ తక్కువ ధరకే ప్రతి కొనుగోలు చేస్తున్నారు రైతుల విజ్ఞప్తి.... కపాస్ కిసాన్ యాపు లోపాలు వెంటనే సరి చేయాలి ఆన్లైన్ పంట నమోదు ప్రక్రియ సులభతరం చేసి ప్రతి మండలంలో ప్రత్యేక సాంకేతిక బృందం ఉండాలి అని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. పత్తి రైతుల కష్టాలు యాప్ స్క్రీన్ కి పరిమితం కాకుండా వాస్తవ జీవితంలోకి పెద్ద నష్టాలుగా మారుతున్నాయి.ప్రభుత్వాలు పత్తి రైతుల సమస్యలను సాంకేతికత పేరుతో మరింత సంక్లిష్టం చేయకుండాతక్షణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## పాల్గొన్న మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం కేంద్రంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి ,కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి, ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్ పండ్లు పంచి సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి పరుస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నో విధాలుగా సొంత అన్నలాగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండ దండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అలాంటి రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ మంచిగా ఉండాలని, వారి యొక్క సేవలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడినారు. వారి హాయంలో సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయని, ఇంకా మరి ఎన్నెన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని మరోసారి వారికి జన్మదిన శుభాకాంక్షలు మండలం తరపున తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమ్రాజ్ భాగ్యలక్ష్మి, నాయకులు పిన్నింటి నారాయణరెడ్డి, జిల్లా సందీప్, గిద్దల రమేష్, రామీని మదన్మోహన్, చెరుకూరి శ్రీనివాస్, మల్లారెడ్డి, గుర్రపు బాలరాజు ,అంబాలా ఆగయ్య గౌడ్, వేముల బాలరాజు, గుట్ట డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి, అక్కిరెడ్డి శ్రీధర్, సిద్ధిరాములు, సిరిపాటి రామదాసు, ఇరుగు ప్రకాష్, భాస్కర్ రెడ్డి, దిడిగా రమేష్, మల్లేష్,దాసరం శ్రీనివాసరెడ్డి,నడిగొట్టు శ్రీకాంత్,నడిగొట్టు బిక్షపతి,మల్లేశం, నీల రమేష్, కొండ హరికృష్ణ ,కోక్కలకొండ బాబు, ఎద్దు నాగయ్య ,మల్గం శీను, తదితరులు పాల్గొన్నారు.